క్లుప్తంగా

నరసాపురంలో తనిఖీలు ముమ్మరం



ఇసుకర్యాంపు వద్ద తనిఖీ చేస్తున్న చెక్‌పోస్టు సిబ్బంది

నరసాపురం రూరల్ : ఎన్నికల్లో డబ్బు పంపిణీకి చెక్ పెట్టేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. దీంతో నరసాపురం నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలంటే జాతీయ రహదారిపై మొగల్తూరు మండలం కాళీపట్నం, పాలకొల్లు రోడ్డులో ఇసుకర్యాంపు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను దాటాల్సి ఉంది. గురువారం టీం లీడర్ ఈవోపీఆర్డీ ఆంజనేయశర్మ నేతృత్వంలో స్టేటిక్ సర్వైలెన్స్ టీం లో ముగ్గురు పోలీసు సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ టీంలతో పాటు, ఫ్లయిగ్ స్క్వాడ్, లతో నిరంతరం వీడియో కెమెరాల సమక్షంలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని వివరించారు.

గ్రంథాలయాల సేవలను వినియోగించుకోవాలి



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న శేఖర్‌బాబు

నరసాపురం: గ్రంథాలయాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు సూచించారు. గురువారం ఆయన నరసాపురం గ్రేడ్–1 శాఖా గ్రంథాలయాన్ని వార్షిక తనిఖీ చేశారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కాటన్‌పార్కు వద్ద జరుగుతున్న గ్రంథాలయ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు ఉపయోగపడేలా గ్రంథాలయాల్లో శిక్షణా తరగతులు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ 12 గంటల పాటు గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కేజీఎస్ఎల్ కుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఎం.సుధీర్‌మోహన్, సూర్యంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు మూడు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం

నరసాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి నరసాపురం మండలంలోని పాతనవరసపురం గ్రామంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. అలాగే ప్రసాదరాజు కుమారుడు శ్రీకృష్ణంరాజు మొగల్తూరు మండలంలోని కాళీపట్నం వెస్ట్ గ్రామంలో ఉదయం ఏడు గంటల నుంచి ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని కాళీపట్నం వంతెన వద్దనుండీ ఈ ప్రచార కార్యక్రమం ప్రారంభమవుతుందని వివరించారు. ప్రసాదరాజు సతీమణి శారదావాణి ఉదయం ఏడు గంటల నుంచి నరసాపురం పట్టణంలోని 3వ వార్డు లోని కనకదుర్గ ఆలయం వద్ద నుంచి ప్రచారం చేస్తారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసాపురం రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం వాటర్ వర్క్స్ వద్ద లైన్ వర్క్స్ పనుల నిమిత్తం నరసాపురం పట్టణంలోని లకుపేట, పాలకొల్లురోడ్డు, చినమామిడిపల్లి ప్రాంతాలతో పాటు మండలంలోని కొత్తనవరసపురం, పాత నవరసపురం లాకుపేట ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మైనార్టీలకు సముచిత స్థానం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు సముచిత స్థానం కల్పించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుగొండలో ముస్లింలు శ్రీరంగనాథరాజు ముస్లింలను మర్యాద పూర్వకంగా కలిశారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తే, సీఎం జగన్ మరో అడుగు వేసి అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పెనుమంట్ర ఎంపీపీ కేవీ నారాయణ రెడ్డి(వాసు), పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్, పోడూరి రామయ్య, ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ బాషా, షేక్ గౌస్, షేక్ ఖాసీం, షేక్ చిన్ని వలి, షేక్ అబ్దుల్ సర్దార్, షేక్ ఉమర్ షరీఫ్, ఖాసీం, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడులకు కార్పొరేట్ లుక్

నాడు–నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో సర్కార్ బడులకు కొత్తరూపు వచ్చింది. పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు పథకంలో శిథిలమైన పాఠశాలల భవనాలను ఆధునీకీకరించే బృహత్తర కార్యక్రమం చేపట్టారు. నరసాపురం నియోజకవర్గంలో ఈ పథకంలో భాగంగా పాఠశాల భవనాలు కార్పొరేట్ హంగులను సంతరించుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో నియోజకవర్గంలో 92 పాఠశాల భవనాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారు. నరసాపురం మండలంలో 78 పాఠశాలలను, మొగల్తూరు మండలంలో 72 పాఠశాలలను రెండు విడతలుగా మొత్తం రూ.129.20 కోట్లను ఖర్చుచేసి ఆధునికీకరించారు. ఒకప్పుడు శిథిలమైఉన్న పాఠశాలలు ఇప్పుడు కొత్త హంగులతో కళకళలాడుతున్నాయి.

– నరసాపురం



కొత్త హంగులతో కళకళలాడుతున్న నరసాపురంమండలం ఎల్‌బీచర్ల హైస్కూల్



అధునాతన వసతులతో మొగల్తూరు మండలం శేరేపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల



కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా మారిన నరసాపురం టేలర్‌హైస్కూల్



తూర్పుతాళ్లు ప్రైమరీ స్కూల్ తరగతి గది నాడు-తూర్పుతాళ్లు ప్రైమరీ స్కూల్ తరగతి గది నేడు

జగనన్నతోనే రాష్ట్రానికి మేలు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే మన రాష్ట్రానికి మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం నరసాపురం మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామంలో గడపగడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వేకువజామునుండే గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. అందరినీ పలుకరిస్తూనే తమ ప్రభుత్వాన్ని ఎందుకు మళ్లీ గెలిపించాలో వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పలు చోట్ల ఆయన మాట్లాడుతూ రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని, పార్టీలకతీతంగా పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అని అన్నారు.

సంక్షేమ పాలనను ఆదరించాలి

గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు ప్రతీ గ్రామంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడ అందించామన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షమ పాలనను అందించిన ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. జగనన్న ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిందన్నారు. విద్య, వైద్యం, సంక్షేమపాలన, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. రానున్న ఎన్నికల్ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగుతుంటే చంద్రబాబునాయుడు జనసేన, బీజేపితో జట్టు కట్టారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ఏపీ మరో శ్రీలంక అవుతుందని, రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని దుష్ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో గెలిస్తే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటే సంక్షేమ పథకాలు ఎక్కువగా ఇస్తానని హామీలివ్వడం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలివ్వడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ఈ ప్రచారంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, సయ్యపరాజు వర్మ, అద్దంకి బ్రహ్మాజీ, అడబాల అయ్యప్పనాయుడు, కస్తూరి రంగ, వాస్కూరి నర్సింహస్వామి, జెవిఆర్, మేడిది నాగసత్యనారాయణ, పిల్లి రాజు, తమ్మిశెట్టి సుధాదేవి పాల్గొన్నారు.



సీతారామపురం సౌత్ గ్రామంలో పర్యటిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



సీతారామపురం సౌత్ గ్రామంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న చీఫ్ విప్ ముదునూరి



ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్నతో కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న ముదునూరి ప్రసాదరాజు

వైభవంగా ఎంబేరుమనార్ బ్రహ్మోత్సవాలు



పండిత సభలో శ్రీకేశవప్రియ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పండితులు

నరసాపురం రూరల్ : ఆదికేశవ ఎంబేరుమనార్ స్వామివార్ల బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామి వారిని వాహనాల్లో ఆశీనులు చేయించి ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉదయం గరుడసేవ-వరదరాజ అలంకారం, రాత్రి హనుమంత వాహనాలపై స్వామి వారు తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పండిత సభలో భగవత్ రామానుజుల వారికి ఆనందం కలిగించే సేవా రూపంగా విజయవాడకు చెందిన ప్రసిద్ధ పండితులు అష్టాక్షరీ సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామివారి శాసనాలను వివరించారు. ఈ సందర్భంగా స్వామివారి వార్షిక కార్యక్రమాలను తెలియ జేసే శ్రీకేశవ ప్రియ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాత్రి ఏకాంత తిరుమంజనం, తీర్థప్రసాదవినియోగం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీలు పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకటకృష్ణారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



హనుమంత వాహనంలో ఊరేగుతున్న ఎంబేరుమనార్ స్వామి

కె.బేతపూడిలో పంటకోత ప్రయోగం



కె.బేతపూడి గ్రామంలో పంటకోత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్ : ఆరుగాలం పండించిన పంటకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు అంచనా దిగుబడి మొత్తాన్ని తెలుసునేందుకు మండలంలో పలు చోట్ల పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం కె బేతపూడి గ్రామంలో రైతు బెల్లపు రంగారావు సాగు చేస్తున్న పంట భూమిలో 5ఇన్‌టూ5 చదరపు మీటర్లు విస్తీర్ణంలో దాళ్వా పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ఎంటీయూ1153 రకం పంటను కోసి ఒబ్బిడి చేయగా సగటున ఎకరాకు 40 బస్తాల చొప్పున దిగుబడి వచ్చిందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఈదా అనిల్‌కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ కేదారి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ యశస్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెనుగొండ: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు అన్నారు. గురువారం స్వీప్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి ఆచంట మండలం శేషమ్మ చెరువు వరకూ బైక్ ర్యాలీ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు.

అభివృద్ధికి అండగా నిలబడాలి



మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు ఇంట్లో ఓట్లు అభ్యర్థిస్తున్న ముదునూరి సతీమణి శారదావాణి



రాజుల్లంకలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తనయుడు శ్రీకృష్ణంరాజు

నరసాపురం : వైఎస్సార్ సీపీ హయాంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలబడాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె జనసేననేత, మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పట్టణంలోని సొంతవార్డు 24వవార్డులో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి, తన భర్త ముదునూరి ప్రసాదరాజు గెలుపు కోరుతూ ఆమె ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వార్డులో ప్రజల నుంచి శారదావాణి ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. ప్రజలు ఇళ్ల నుంచి ఎదురొచ్చి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా శారదావాణి మాట్లాడుతూ ఐదేళ్లలో ముదునూరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. బస్టాండ్ ఆధునీకరణ, కాటన్ పార్కు నిర్మాణం పట్టణానికి కొత్త అందం తీసుకొచ్చాయని చెప్పారు. నియోజకవర్గంలో దీర్ఘకాల సమస్యలైన బియ్యపుతిప్ప ఫిషింగ్‌హార్బర్, వశిష్ఠ వారధి నిర్మాణాలు ఓ కొలిక్కి వచ్చాయని చెప్పారు. నరసాపురం అభివృద్ధి ఇదే స్థాయిలో కొనసాగాలంటే తిరిగి ముదునూరి ప్రసాదరాజును గెలిపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు కావలి నాని, వైకేఎస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ పాల్గొన్నారు.

రాజుల్లంకలో కృష్ణంరాజు ప్రచారం

నరసాపురం రూరల్ : నరసాపురం ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మరోమారు గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని రాజుల్లంక గ్రామంలో ప్రసాదరాజు తనయుడు ముదునూరి శ్రీకృష్ణంరాజు గడప గడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించడానికి ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేస్తే ప్రజలకు మరింత సంక్షేమం చేకూరుతుందన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా ముదునూరి ప్రసాదరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కోలపర్తి రామకృష్ణ, వేగేశ్న సీతారామరాజు, ఆత్మా చైర్మన్ రాంబాబు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ముదునూరి మాధ్రాజు, కడలి అబద్దం, బిళ్ల బ్రదర్స్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, ముద్దాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మైనార్టీలకు సముచిత స్థానం



పెనుగొండలో ముస్లింలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీలకు సముచిత స్థానం కల్పించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుగొండలో ముస్లింలు శ్రీరంగనాథరాజు ముస్లింలను మర్యాద పూర్వకంగా కలిశారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తే, సీఎం జగన్ మరో అడుగు వేసి అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం కల్పించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పెనుమంట్ర ఎంపీపీ కేవీ నారాయణ రెడ్డి(వాసు), పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్, పోడూరి రామయ్య, ముస్లిం పెద్దలు షేక్ అబ్దుల్ రెహమాన్, షేక్ బాషా, షేక్ గౌస్, షేక్ ఖాసీం, షేక్ చిన్ని వలి, షేక్ అబ్దుల్ సర్దార్, షేక్ ఉమర్ షరీఫ్, ఖాసీం, తన్వీర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో దొడ్డిపట్ల హైస్కూల్ పీడీ మృతి



మల్లికార్జునుడు (ఫైల్)

యలమంచిలి: మండలంలోని దొడ్డిపట్ల హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) గా పని చేస్తున్న గుబ్బల శ్రీవెంకట మల్లికార్జునుడు (58) బుధవారం రాత్రి గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన భార్య నీరజ మట్లపాలెం హైస్కూల్‌లో హిందీ పండిట్‌గా పని చేస్తున్నారు. దొడ్డిపట్ల హైస్కూల్‌లో చదువుకున్న మల్లికార్జునుడు అదే స్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్, మండల శాఖ అధ్యక్షుడు గుత్తుం దీవి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తినాయుడు తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఆచంటలో స్వీప్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పెనుగొండ: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు అన్నారు. గురువారం స్వీప్ ఆధ్వర్యంలో రిటరినింగ్ అధికారి కార్యాలయం నుంచి ఆచంట మండలం శేషమ్మ చెరువు వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం ఓటు శాతం 83 నుంచి కనీసం 85 శాతం వరకూ పెంచాలని అధికారులకు సూచించారు. ఎక్కడా ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఆచంట ఎంపీడీఓ పి.నరసింహప్రసాద్, తహసీల్దారు ఐవీ సెట్టి, ఎస్సై ఎం రాజకుమార్, ఎలక్షన్ డీటీ ఎం.రామ్ ప్రసాద్, పంచాయతీ విస్తరణాధికారి టి మూర్తి బాబు, ఎంఈఓ పి.రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

18 మంది వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వలంటీర్లు గురువారం రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు గురువారం తెలిపారు. రాజకీయ నాయకులు తమపై వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారని, తమకు స్వేచ్ఛలేని కారణంగా రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొనట్లు ఆయన తెలిపారు. మండలంలోని కాళీపట్నం తూర్పు నుంచి ఒకరు, జగన్నాథపురం నుంచి ఒకరు, కేపీ పాలెం నార్త్ నుంచి 16 మంది తమ రాజీనామా లేఖలను ఆయా గ్రామ కార్యదర్శులకు అందజేశారని వివరించారు.

కె.బేతపూడిలో పంటకోత ప్రయోగం

నరసాపురం రూరల్ : ఆరుగాలం పండించిన పంటకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు అంచనా దిగుబడి మొత్తాన్ని తెలుసునేందుకు మండలంలో పలు చోట్ల పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం కె బేతపూడి గ్రామంలో రైతు బెల్లపు రంగారావు సాగు చేస్తున్న పంట భూమిలో 5ఇన్‌టూ5 చదరపు మీటర్లు విస్తీర్ణంలో దాళ్వా పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ఎంటీయూ1153 రకం పంటను కోసి ఒబ్బిడి చేయగా సగటున ఎకరాకు 40 బస్తాల చొప్పున దిగుబడి వచ్చిందని సహాయ వ్యవసాయ సంచాలకులు ఈదా అనిల్‌కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ కేదారి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ యశస్విని తదితరులు పాల్గొన్నారు.

పల్లె సీమలు..ఆరోగ్య నిలయాలు

- వైద్య సేవల్లో సీఎం జగన్ మార్కు అభివృద్ధి
- వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలతో అందుబాటులోకి వైద్య సేవలు
- రూ.7.22 కోట్లతో 34 భవనాలు నిర్మాణం

పాలకొల్లు అర్బన్ పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించడం ద్వారా గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కనిపిస్తుందని నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ల గడచినప్పటికీ అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించలేకపోయాయి. 2019లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాటికి అనుగుణంగా ప్రతి గ్రామంలోనూ డా. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి పక్కా భవనాలు నిర్మించారు. వాటిలో గ్రామ సచివాలయానికి ఒక ఏఎన్ఎం, అలాగే బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారిని ఎంఎల్‌హెచ్‌పీలుగా నియమించి పేదలకు వైద్య సేవలందిస్తున్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానంలో ఎంబీబీఎస్ అర్హత ఉన్న వైద్యుడ్ని గ్రామాలకు పంపించి వైద్య సేవలందించే విధానానికి గత ఏడాది జనవరి నుంచి ప్రారంభించారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరాలను ప్రతి గ్రామంలోనూ ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులతో పేద ప్రజలకు వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందిస్తున్నారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీకి సిఫార్సు చేస్తున్నారు. ఆరోగ్యశ్రీలో రూ.25లక్షల విలువైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నారు.



కలగంపూడిలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్



బాడవలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనం



మట్లపాలెంలో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనం



సగంచెరువులో నిర్మాణం ఇలా



దిగమర్రులో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్



వెలివెలలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్

వైద్యానికి పెద్ద పీట



సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వైద్యానికి పెద్ద పీట వేశారు. పల్లె ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గతంలో ఏ చిన్న రోగం వచ్చినా ఆర్ఎంపీ, లేదా పీఎంపీలను సంప్రదించేవారు. ప్రస్తుత పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా మారింది. గ్రామాల్లో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మించడంతో పాటు అర్హులైన వైద్య సిబ్బందిని అందుబాటులోకి తీసుకు వచ్చారు. – దిగమర్తి నాగరాజు, పెనుమదం

ఉచితంగా మందులు, వైద్య సేవలు



నెలలో రెండు సార్లు ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో ఉచితంగా మందులు అందజేస్తున్నారు. గతంలో ఏ చిన్న రోగం వచ్చినా ప్రైవేటు వైద్యులను సంప్రదించేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలందరికి చేరువ చేశారు. సీఎం జగన్‌కి ధన్యవాదాలు – బందెల నరేష్, బల్లిపాడు

నిర్మాణాలు ఇలా

మండలం	హెల్త్ క్లినిక్ భవనాలు	నిర్మాణాలు పూర్తయినవి	శ్లాబు దశలో ఉన్నవి	నిధులు
పోడూరు	7	3	4	రూ.1.45 కోట్లు
పాలకొల్లు	12	12	0	రూ.2. 49 కోట్లు
యలమంచిలి	15	6	9	రూ.3.27కోట్లు

వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం



దేవ రాజేష్

పోడూరు: పాలకొల్లులో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు నామినేషన్ ర్యాలీ విజయవంతం కావడంతో నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొందని ఆ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి దేవ రాజేష్ అన్నారు. రావిపాడులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడాల గోపి నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గం నలు మూలల నుంచి పార్టీ కార్యకర్తలతో పాటు మహిళలు, యువత తరలివచ్చారన్నారు. గుడాల గోపి కొద్దిరోజులుగా ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా ముందుకు దూసుకెళ్తున్నారనీ, నామినేషన్ ర్యాలీ భారీస్థాయిలో విజయవంతం కావడంతో గుడాల గోపి విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారని రాజేష్ అన్నారు. ర్యాలీకి తరలివచ్చిన ప్రజలకు, యువతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని లంకలకోడేరు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నరసాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కారణంగా లంకలకోడేరు, దగ్గులూరు, బల్లిపాడు, శివదేవుని చిక్కాల, వెంకటాపురం, పాలమూరు, అరట్ల కట్ట, గవరపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి



పెనుగొండలో ప్రచారం చేస్తున్న శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు

పెనుగొండ: పేదలకు సంక్షేమంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు చెరుకువాడ నరేష్ రాజు అన్నారు. గురువారం పెనుగొండలోని 17 వార్డులోనూ, శ్రీరామ్ నగర్‌లోనూ నరసాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు, ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు, నియోజకవర్గంలో రూ.1500 కోట్లు సంక్షేమాన్ని ఐదేళ్లలో పేదవాళ్లకు అందించారన్నారు. అదేవిధంగా రూ.700 కోట్లు అభివృద్ధి పనులు చేశారన్నారు. పెనుగొండలోనూ ఎన్నో అభివృద్ధి పనులకు టీడీపీ నాయకులు అడ్డంకులు కల్పించినా ముందుకు సాగామన్నారు. ఓటర్లు ఆలోచించి రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నక్కా పద్మ, మద్దింశెట్టి లక్ష్మీలు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ తానేటి మల్లి, పంచాయతీ సభ్యులు ఆదిరెడ్డి సన్యాసిరావు, బళ్ల విజయలక్ష్మీ చిన్న, పిల్లి చాముండి, పుతినీడి శ్రీను, మానుకొండ నీలిమాసునీల్, దొమ్మేటి దేవి రాజేష్, వెలగల శ్రీనివాస రెడ్డిలు పార్టీ నాయకులు పోడూరి రామయ్య, పలివెల శ్రీను, కండిబోయిన అయ్యప్ప, చరణ్‌రెడ్డి, తానేటి రాంబాబు, కోళ్ల అప్పారావు, రాపాక చిట్టిబాబు, నేలపూడి లక్ష్మణరావు, గుడాల ఏసు,నౌడు దుర్గారావు, నౌడు అంజి పాల్గొన్నారు.

ఉచిత గ్రామర్ శిక్షణ తరగతుల ప్రారంభం

పాలకొల్లు అర్బన్: వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో గురువారం ఉచిత గ్రామర్ శిక్షణ తరగతులను కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు ప్రారంభించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మే 10 వరకు నిష్ణాతులైన ఆంగ్ల ఉపాధ్యాయులతో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రారంభ శిక్షణ తరగతులకు పట్టణంలోని అన్ని మున్సిపల్ హైస్కూల్స్ నుంచి సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన చెప్పారు.

ఆఖరి రోజు నామినేషన్ల జోరు



నామినేషన్ సెట్లను ఆర్ఓకు అందిస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు దంపతులు

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గంలో చివరి రోజు 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో ఆర్ఓ కార్యాలయం వద్ద అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు నామినేషన్ పత్రాలపై 10 మంది ఓటర్లు మద్దతు సంతకాలు చేయాల్సి రావడంతో పెద్ద ఎత్తున నామినేషన్లకు తరలివచ్చారు. నామినేషన్లకు చివరి రోజు 13 మంది అభ్యర్థులు 16 సెట్లు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం ముగిసేసరికి మొత్తం 19 మంది అభ్యర్థులు 34 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. చివరి రోజు వైఎస్సార్ సీపీ నుంచి గుడాల శ్రీహరిగోపాలరావు, గుడాల మంగతాయారు, స్వతంత్ర అభ్యర్థి నల్లిరాజేష్‌లు రెండ్లు సెట్లు, టీడీపీ నుంచి నిమ్మల రామానాయుడు, నిమ్మల సూర్యకుమారి, పాలపర్తి జాన్సన్, గొల్లమందుల నవీన్‌కుమార్, జల్ల వాసు, సలాది శ్రీరామమూర్తి, తానేటి ప్రసాద్, వసంతాల దుర్గావెంకట సురేష్, తానేటి చిన్నబ్బులు, కొటికలపూడి ప్రదీప్‌లు ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను ఆర్వో నారాయణరెడ్డికి అందజేశారు. మధ్యాహ్నం మూడు గంటల వరకూ సమయం ఉండడంతో అప్పటి వరకూ వేచి ఉన్నవారికి టోకెన్లు అందజేసి సమయం ముగిసిన తరువాత గేట్లను మూసి వేసి నామినేషన్లు స్వీకరించారు.

ఆచంటలో..

పెనుగొండ: నామినేషన్ల దాఖలు ఆఖరి రోజు గురువారం పలు నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఒక సెట్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్‌వీ సత్యనారాయణ రెండు సెట్లు, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి కాకి శ్యామ్ కుమార్ ఒక సెట్, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి వెలగల శ్రీనివాస రెడ్డి ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థులు గోగి గోపాలక్రిష్ణ, చికిలే కృష్ణబాబు, సికిలే రత్నరాజు, రామోజు పూర్ణ చంద్ర తదితరులు ఒక్కో సెట్ నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు.

టీడీపీ జెండా స్థూపం కనిపించడం లేదా..?



శివదేవునిచిక్కాల పంచాయతీ చెరువు గట్టున ఉన్న టీడీపీ జెండా స్థూపం

పాలకొల్లు అర్బన్: మండలంలోని శివదేవునిచిక్కాల పంచాయతీ పరిధిలోని చెరువుగట్టు మీద ఉన్న టీడీపీ జెండా స్థూపానికి మూత వేయకుండా ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని ఆ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ఆకుల శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు. గురవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి చెందిన జెండా స్థూపాలు, నవరత్నాల పథకాలు, డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు మూత వేయడంలో అధికారులు చొరవ చూపారన్నారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి టీడీపీ జెండా స్థూపానికి మూత వేయకుండా వదిలేశారని ఆయన తెలిపారు.

నేడు రెండు గ్రామాల్లో గుడాల గోపి ప్రచారం

యలమంచిలి: మండలంలోని గంగడపాలెంలో శుక్రవారం ఉదయం 8గంటలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు మట్లపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పాలకొల్లులో తాగునీటి సమస్యకు చెక్

- రూ. 15 కోట్ల వ్యయంతో నూతన ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు
- ఫిల్టర్ ప్లాంట్‌తో పాటు రెండు ఓహెచ్ ఆర్ ట్యాంకుల నిర్మాణం



రూ. 15 కోట్ల వ్యయంతో ఏర్పాటైన నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంట్



బెత్లహంపేటలో నూతన ఓహెచ్‌ఆర్ ట్యాంక్



హౌసింగ్ బోర్డు కాలనీలో నూతన ఓహెచ్‌ఆర్ ట్యాంక్

పాలకొల్లు సెంట్రల్: ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎంత మంది ప్రజాప్రతినిధులు మారినా పట్టణ శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు మాత్రం పరిష్కారం చూపలేకపోయారు. వేసవికాలం వచ్చిందంటే చాలు ఈ సమస్య మరింత జటిలమయ్యేది. పట్టణంలో రెండు ఎస్.ఎస్ (సమ్మర్ స్టోరేజ్) ట్యాంకులు, మూడు ఓహెచ్‌ఆర్ (ఓవర్ హెడ్ రిజర్వాయర్లు) ట్యాంకులు ఉన్నాయి. పట్టణంలో యడ్లబజారు సెంటర్, బీఆర్‌ఎంవీ మునిసిపల్ హైస్కూల్, వాటర్ వర్క్స్‌లోను ఓహెచ్‌ఆర్ ట్యాంకులు ఉన్నాయి. పట్టణంలో శివారు ప్రాంతాలైన బెత్లహంపేట, హౌసింగ్‌బోర్డు కాలనీ, న్యూ బ్యాంక్ కాలనీ, లక్ష్మీనగర్, పట్టణ నడిబొడ్డు చినగోపురం ప్రాంతాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉండేది. వేసవికాలంలో అయితే ఈ సమస్య మరింత తీవ్రరూపం దాల్చేది. సమస్యను పరిష్కరించాలనే దిశగా జగనన్న ప్రభుత్వం పబ్లిక్ హెల్త్ నిధులు మొత్తం రూ.15 కోట్లను వెచ్చించి ఈ నూతన ఫిల్టర్ ప్లాంట్ మరియు రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులను నిర్మాణం చేశారు. వీటి వల్ల శివారు ప్రాంతాలకు తాగునీటి సమస్యకు పరిష్కారం దొరికింది.

పాలకొల్లు నీటి సరఫరా ఇలా

అధికారుల లెక్కలప్రకారం ప్రతి మనిషికీ రోజుకు 135 లీటర్లు నీటిని అందించాల్సి ఉంది. పట్టణ జనాభా సుమారు లక్ష మంది ఉన్నారు. అంటే రోజుకు 1.35 కోట్ల లీటర్లు కావాల్సి ఉంటుంది. పాత ప్లాంట్ నుండి రోజుకు 90 లక్షల లీటర్లు విడుదల అయ్యేది. నూతన ప్లాంట్ నుంచి రోజుకు 1.10 కోట్ల లీటర్లు విడుదల అయ్యే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం రెండు ప్లాంట్‌ల నుండి రోజుకు 2 కోట్ల లీటర్లు నీరు విడుదల అయ్యే సామర్థ్యం కలిగి ఉంది. పట్టణంలో కుళాయి కనెక్షన్లు సుమారు 10,500లు ఉన్నాయి. ఎస్.ఎస్ (సమ్మర్ స్టోరేజ్) ట్యాంకులు పాతవి మూడు నూతనంగా నిర్మించిన ఎస్ఎస్ ట్యాంకులు టిడ్కో గృహాల్లో ఉన్న ట్యాంక్‌తో కలిపి మూడు అంటే మొత్తం పట్టణంలో ఆరు ఎస్ఎస్ ట్యాంకులు ఉన్నాయి. రోజుకు పూటకు సుమారు 60 లక్షల లీటర్లు రెండు పూటలా కలిపి 1.20 లక్షల లీటర్లు నీటిని విడుదల చేస్తున్నారు. ఇవి కాకుండా వాటర్ వర్క్స్ వద్ద స్టోర్ చేసి ఉండే నీటితో కలిపి సుమారు 1.50 లక్షల లీటర్లు విడుదల చేస్తుంటారు. పట్టణంలో తాగునీటి పైపులైన్ల విస్తరణ సుమారు 92 కిలోమీటర్ల మేర ఉంది. నూతన ప్లాంట్‌తో పట్టణ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారమైంది.

తాగునీటి సమస్యకు పరిష్కారం



అచ్చుగట్లపాలెం శివారు ప్రాంతం ప్రశాంతమైన వాతావరణం అని ఇక్కడ ఇళ్ల నిర్మించుకున్నాం. ఇల్లు ప్రశాంతంగా ఉన్నా నీళ్ల ప్రశాంతం లేక నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపాము. తాగునీటికి ఎన్ని ఇబ్బందులు పడ్డామో ఆ భగవంతుడికే తెలియాలి. నాయకులు అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగాము. మొత్తానికి జగనన్న పుణ్యమా అని మాకు అతి సమీపంలో ఓహెచ్‌ఆర్ ట్యాంకు కట్టడంతో నేడు నీటికి కరువులేకుండా పోయింది. – మానేపల్లి వెంకటేశ్వరరావు, బొర్రావారి తోట, పాలకొల్లు

కష్టాలు తొలగాయి



తాగునీటికి కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసేవాళ్లం. వేసవి కాలం వచ్చిందంటే మా కష్టాలు వర్ణనాతీతం. మా ప్రాంతంలో అర్థరాత్రి నీళ్లు వస్తున్నాయంటే చాలు ఒకరికి ఒకరు ఫోన్లు చేసుకుని లేచి నీళ్లు పట్టుకునే వాళ్లం. అయితే బెత్లహంపేటలో ట్యాంక్ నిర్మించాక వాటర్ ఫ్లోటింగ్ తగ్గడంతో మా ప్రాంతానికి నిత్యం మంచి నీళ్లు వస్తున్నాయి. రూ. 15 కోట్ల ప్రాజెక్ట్‌తో మా కష్టాలు తొలగిపోయాయి. – దేవరపు నాగేంద్ర, పాత బ్యాంక్ కాలనీ